Regd. No: H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 23-7-76

A Home
When you are away
From your house
Homely Meals
Decent Rooms
Best service are our specialities
Don't Miss to stay at-
HOTEL
NAVAYUGA
Phone : 76164
1, Bishop Avenue Road
MADRAS - 600004

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 30

మా రైస్ మిల్లులకు
ఏనుగు మార్కు
రబ్బరు రోల్సు
—దీనికి—
సాధు నారాయణరావు
అండ్ కంపెని
నెల్లూరు. ఫోను : 929

# వెంగళరావు చాతుర్యంతో కౌన్సిల్ ఎన్నికలలో ప్రమాదాలు తప్పినాయి!

**మా హైదరాబాదు విలేఖరి**

పరీక్షలు, అవకాశాలు మనిషిలో నిగూఢమైన శక్తి సామర్థ్యాలు బయటికి రావడానికి దోహదం చేస్తాయి. కొందరికి ఒడుదుడుకులులేని జీవితంగా గడిచిపోయినట్లు కనపడినా ప్రతిభ వ్యక్తీకరించడానికి సమస్యలు, పరిష్కారం రెండూ అవసరమే.

రెండున్నర సంవత్సరాలక్రింద ముఖ్యమంత్రి వెంగళరావు తెరతెరలుగా సమస్యలను ఎదుర్కొంటూ వున్నారు; పరిష్కరించుకొంటూనే వున్నారు. పార్టీలోనూ బయట ఎదుర్కొన్న గాలిదుమారాల రూడా వున్నాయి. కొందరికి మంత్రిపదవులు ఇచ్చినందుకు, కొందరికి ఇవ్వకపోయినందుకు!

ఏమయితేనేం కాంగ్రెసుపార్టీని నడుపుకొనిపోతున్నారు పార్టీలో సభ్యులను కూడగట్టుకొని, అందరిని తృప్తిపరచే పద్ధతిలో నడుపుతున్నారుకూడా. అందుకే యీ వారంలో జరిగిన శాసనమండలి ఎన్నికలు ఏ ప్రమాదాలూ లేకుండా జరిగాయి అనుకున్నట్లు ఎనిమిదిమంది కాంగ్రెసు అభ్యర్థులు నిరాఘాటంగా ఎన్నికయారు. ఏడుగురు మొదటిలెక్కింపులోనే ఎన్నికయ్యారు. ఎనిమిదో సభ్యుడు రెండవ లెక్కింపులో ఎన్నికయాడు.

స్వతంత్ర అభ్యర్థిగా వేసిన అల్లూరి

—కొరవ 6వ పేజీలో

# చిత్రవధ!

## —గడియారం దొంగిలించారని రెండు కుటుంబాలను రెండు రోజులు హింసించి ఒకరి ప్రాణం తీశారు నరసారెడ్డి కండ్రిగ కామందులు!

చరిత్రకు అందని ఆటవికయుగంలో, తోడిమానవజ్జి పురుగుకంటే హీనంగా చూచే వల్లకాని అధ్వాన్నశకంలో వున్నామా – అనిపించే దారుణ సంఘటన ఈనెల 15 తేదీ జరిగింది. ఎక్కడోకాదు; నాయుడుపేట సమీపాన తుమ్మూరు మజరా నరసారెడ్డి కండ్రిగలో; గ్రాండ్‌ట్రంకు రోడ్డుకు అతి సమీపంలోనే!

నరసారెడ్డి కండ్రిగ రైతు నల్లారెడ్డి నాగిరెడ్డి యింట్లో 13 తేది ఒక బేబిగడియారం పోయిందట. ఊట్లపల్లి వెంకటేశ్వర్లు అనే యానాది ఆతనివద్ద సేద్యగాడుగా వున్నాడు. ఆరోజు ఉదయం నాగిరెడ్డి ఆవు ఒకటి తప్పిపోతే, వెతక్కరావడానికి వెంకటేశ్వర్లు వెళ్ళి సాయంత్రానికి ఆవుతో తిరిగి వచ్చాడట.

తప్పిపోయిన ఆవుకోసం రోజంతా తిరిగి తీసుకొచ్చాడే అని సంతోషించడంపోయి, ఆతనిమీద బేబిగడియారం దొంగతనం మోపినారట ఆ కుటుంబీకులు. ఆ యొమ్మె మొర్రో నాకు తెలియదని

—కొరవ 6వ పేజీలో

ఫీల్డ్ మార్షల్ [ISI]

ఆయిలు యింజన్లు




5/6 H. P. 7/8 H. P.

తయారుచేయువారు :
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజకోట్
BATLIBOI
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
బాట్లిబాయ్ అండ్ కంపెని, ప్రై. లి.
మద్రాసు - 600001.

ఎడగారుకు నీరు సమృద్ధిగా పెట్టలేమనే దిగులొద్దు. ఆపని నాకు వదిలెయ్యండి. మీభూమిలోనినీరును పైకితీసుకొచ్చి మీపైరును ఏపుగా పెంచి,బంగారు పంటనుమీ చేతికందిస్తా. ఆలస్యం చేయకండి. సన్నకారురైతులకు (SFDA) ఇంకొన్ని సదుపాయాలు కల్గిస్తా. తక్షణం నన్ను ఈ క్రింది అడ్రసులో కల్సుకోండి.

రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్
సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు.
ఫోను 1594

జమీన్‌రైతు

శ్రీ నళ ఆషాఢ బహుళ ద్వాదశి
23-7-1976 శుక్రవారం

# స్వాగతం!

పంచాయితీ రాజ్య వ్యవస్థ ఏ ఉన్నతాదర్శంతో ఉత్తమాశయంతో శుద్ధ లక్ష్యంతో అయితే నెలకొల్పబడిందో అది చాలావరకు విఫలమై పోవడానికి ప్రధాన కారణం వాటి ఎన్నికల విధానమే! పంచాయితీ ఎన్నికలవల్లనే మన పల్లెలు రాజకీయ కార్పణ్యాలకు వర్గవైషమ్యాలకు నెలవులైపోయాయి. ప్రతిగ్రామం ఒక రణరంగంగా విద్వేషకూటమిగా రూపొందిందంటే అందుకు పంచాయితీ ఎన్నికల బాధ్యత ఎంతో వుందన్నది చేదు నిజం. ఎన్నికల సమయంలో కొట్లాటలు, దౌర్జన్యాలు, దురాగతాలు జరగడం సర్వసాధారణమైపోయింది. ఆ ఈర్ష్యలు రోషాలు రాజుకొని రగుల్కొని, కడకు గ్రామానికంతటికీ చిచ్చుపెట్టే స్థితికి వస్తున్నాయి; పచ్చగా బ్రతకవలసిన ఎన్నో గ్రామాల ఆ ద్వేషాగ్నిలో భగ్గున మండిపోతున్నాయి.

పురిటిలోనే సంధికొట్టినట్లు, పంచాయితీ రాజ్య వ్యవస్థకు తొలి మెట్టు అయిన ఎన్నికలలోనే అవినీతి అప్రజాస్వామ్యం రాజ్యం చేయడంవల్ల, తదనంతరం పంచాయితీ పరిపాలన అంతా ఆ మార్గాన్నే సాగుతూంది. ఆ విధంగా ఇదొక విష వలయం, అవినీతివలయంగా తయారైపోయింది. ప్రజాస్వామ్య విధానాన్నే నవ్వులపాలు చేస్తున్నాయా పంచాయితీ ఎన్నికలు.

పార్టీలులేని పంచాయితీలు లేవు; స్పర్థ తెలుగని గ్రామాలు లేవు. దీనికి పల్లె వాతావరణమే కలుషితమూ కల్లోలమూ అయిపోయింది.

అది అంతటితో ఆగలేదు, ఆగదు. సమితి స్థాయిలోకూడా ఈ రాజకీయాలే ఏలుతున్నాయి! పంచాయితీ ఎన్నికలకంటే అన్యాయంగా అస్తవ్యస్తంగా తయారు అయ్యాయి సమితి ఎన్నికలు. ప్రజాప్రతినిధులైన ఓటర్లను దాచిపెట్టడం, మత్తు పెట్టడం, బెదిరించి లొంగదీసుకోవడం వగైరా ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు సమితి ఎన్నికలు స్థావరాలైపోయాయి.

స్వేచ్ఛగా ఓటుచేసే హక్కు సమితిఎన్నికల్లోనేకాదు, జిల్లాపరిషత్ ఎన్నికల్లోనూ మృగ్యమై పోయింది. వర్గరాజకీయాలు కులతత్వ రాజకీయాలు జిల్లా పరిషత్ ఎన్నికలలో పరాకాష్ఠనందుకొంటున్నాయి!

ఇట్లా గ్రామస్థాయినుంచి జిల్లా స్థాయిదాకా, మొదటిమెట్టునుంచి పై అంతస్థుదాకా పంచాయితీ రాజ్యవ్యవస్థ వెర్రితలలు వేయడం గమనించి, దాన్ని పూర్తిగా మరమ్మతు చేయాలనే ఉద్దేశంతో లోగడ పరిశీలక సంఘాలను నియమించడం, అవి సూచనలు చేయడం జరిగింది. కానీ వాటికి కార్యరూపంరాలేదు. ఇన్నాళ్ళకు మన రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టి, స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ రూపురేఖలు మార్చడానికి పూనుకొన్నది. పంచాయితీ రాజ్య చట్టంలో మౌలికమైన సవరణలు చేస్తూ ఒక బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం, శాసనసభ దాన్ని ఆమోదించడం జరిగాయి.

ఈ క్రొత్త సవరణల ప్రకారం పంచాయితీ సర్పంచ్, సమితి అధ్యక్షుల ఎన్నికలు పరోక్ష పద్ధతిలోకాక, ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకోవడం జరుగుతుంది. ఇది సరైన ప్రజాస్వామ్య విధానం. పాలనా బాధ్యతను చేపట్టేవారికి ప్రజలతో ప్రత్యక్షసంబంధం వుండడం అవసరం. పరోక్ష పద్ధతి ఎన్నికలో పాలకులదృష్టి ప్రతినిధులమీదనే వుంటుంది; వారిని తృప్తిపరచడమో, వగలిస్తూనో వడమో తమ పదవికాధ్యతగా భావిస్తారు; భావిస్తున్నారు. అందువల్ల ప్రజల అవసరాలు, సమస్యలకంటే ప్రతినిధుల కోర్కెలు తీర్చడానికే అధికప్రాధాన్యం యివ్వడం జరుగుతూంది. పైగా అవిశ్వాస తీర్మానాల బెడద ఎప్పుడూ వెంటాడుతుంటుంది గనుక ప్రజాభిమానంకంటె ప్రతినిధుల అభిమానం చూరగొనడానికే వారు ప్రయత్నించడం సహజం. పంచాయితీ రాజ్య వ్యవస్థ అపభ్రష్టం కావడానికి ఇదొక ముఖ్యకారణం. దీన్ని సవరించి, పంచాయితీ పాలనను ప్రజలకు సన్నిహితం, నిబద్ధం చేసింది ప్రభుత్వం.

ఐతే జిల్లాపరిషత్ ఎన్నికలు మాత్రం పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఎందుకు భావించారో అర్థం కావడంలేదు. మార్పు అన్నది ఆమూలాగ్రం వస్తేనే సత్ఫలితాలు వుంటాయి. పరోక్షపు యెన్నికల వల్ల పంచాయితీలు, సమితులు ఎంతగా పతనమయ్యాయో, జిల్లా పరిషత్తులు కూడా అంతగానే చెడిపోయాయి; వర్గ రాజకీయాలతో అవినీతి పక్షపాతంతో పరిపాలన పెడదారి పట్టింది. జిల్లాపరిషత్తులను ఈ రాజకీయ సుడిగుండం నుంచి వెలుపలికి తీసుకరావడం ఎంతైనా అవసరం.

మరి ఈ సవరణలతోనే మన పంచాయితీ రాజ్యం యావత్తూ క్రొత్తరూపం సంతరించుకొని, మనుపటి కళ్ళను పూర్తిగా కడిగిపారవేసుకోగలరని ఆశించలేము. ఇదొక ప్రయత్నం; సదవగాహనతో జరిగిన ప్రయత్నం. ఇది ఫలిస్తే కొంత మంచి జరుగుతుందన్నది నిస్సందేహం. అయితే చట్టాల ద్వారానే మార్పులురావు. ప్రజలలో, ప్రజా ప్రతినిధులలో మార్పు రావాలి. ఆ మార్పుకు చట్టాలు దోహదం చేస్తాయి. దాన్ని అర్థంచేసుకొని, ఆకళింపుకు తెచ్చుకొని, తదనుగుణంగా ప్రజలూ మారితే మన వ్యవస్థే బాగుపడుతుంది.

ఏమైనా, ఇంతకాలానికైనా మన పంచాయితీరాజ్య వ్యవస్థకు స్వస్థత చేకూర్చడానికి పూనుకొన్న ప్రభుత్వాన్ని అభినందిస్తూ, కొత్త చట్టంతో రాబోయే కొత్త మార్పులకు స్వాగతం చెప్తున్నాము.

—

# మేము-మీరు

## నకిలీ డాక్టర్లు

'ప్రాణాల తీస్తున్న నకిలీ డాక్టర్ల'ను గూర్చి 'జనవాణి' శీర్షికలో (జూలై 9) వ్రాసిన బి. సుబ్బారావును అభినందిస్తున్నాను. బ్రతుకు తెరువుకోసం ఇతరుల ప్రాణాలు తీయడానిక్కూడా సిద్ధమయ్యే నరరూపరాక్షసులు డాక్టర్లుగా చెలామణి కావడం ప్రజల అజ్ఞానానికి నిదర్శనం. దీనికి మరొక కారణం – మన డాక్టర్లు లాయర్లు, పాత్రికేయులు వగైరా మేధావి వర్గం ఈ అవినీతిని సహించి, చూచి చూడనట్లు ఊరుకోవడం.

కారణాంతరాలవల్ల రహస్యంగా అబార్షన్ చేయించుకోవలసివచ్చిన అభాగ్య స్త్రీలు ఈ నకిలీ 'స్త్రీ స్పెషలిస్టుల'కు బలి అవుతున్నారు. అబార్షన్లకు సంబంధించి నాలుగేళ్ళ క్రితం చట్టం సవరించబడిందని; అటువంటి కేసులను డాక్టర్లు అతి రహస్యంగావుంచే అవకాశం ఏర్పడిందని చాలా మందికి తెలియదు. తెలియజేసేందుకు ఎవరు ప్రయత్నించారు గనుక?

కానీ ఈ నకిలీ స్పెషలిస్టులద్వారానే రహస్యం బట్టబయలయ్యే అవకాశం వుంది. ఎందువల్లనంటే వారుచేసే అబార్షన్లలో 80 శాతం పైగా ప్రమాదానికి దారితీస్తున్నాయి; కాబట్టి అందరికీ వెల్లడవుతాయి. డాక్టర్ల వద్ద ప్రమాదాలు చాలా అరుదు; అందువల్ల రహస్యం రహస్యంగానే వుండిపోగలదు.

ఈ విషయంలో తగుపర్యవేక్షణ తీసుకొనక పోవడం అధికారులతప్పా? కాదు. బాధితులు తమ రహస్యం ఎక్కడ బయటపడుతుందోననే భయంతో అధికారులతో సహకరించరు. సంఘసేవకులు, మేధావులు ఈ అభాగ్యులను సంఘదూషణనుంచి కాపాడగలిగితే కొందరైనా అధికారులతో సహకరించగలరేమో! సాంఘిక దురాచారాలకు, కట్టుబాట్లకు బద్ధులుగా వుండలేక; తెలిసో తెలియకో తప్పుచేసి; ఒక్కొసారి మోసపోయి క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకునే అభాగినులను కించపరచడంకంటె కనికరించడమే నాగరికతా చిహ్నమని విద్యావంతులైనా గ్రహించగలిగితే ఈ ప్రాణాపాయాలు చాలా వరకు తొలగగలవు. అటువంటివారితో

–కొరవ 10 వ పేజీలో

ప్రపంచ బ్యాంకు పథకంలో ట్రాక్టర్లు
9% వడ్డీతో ట్రాక్టర్లు

మీకు లోను శాంక్షను అయినచో- ట్రాక్టరు అలాటు కానిచో నిరుత్సాహపడకండి

అవే పద్ధతులతో మరియు అవే షరతులతో మీరు కోరినవెంటనే

"ఫోర్డు-3600 - 47 హా.ప."

లేక

"ఎస్కార్ట్-335 - 35 హా.ప."

(ఉర్సస్ - 335) ట్రాక్టర్లు యివ్వగలము.

వెంటనే ఆర్డరుచేయండి - ట్రాక్టరు పొందండి- త్వరపడుడు.

ఎస్కార్టు - సిండికేటుబ్యాంకు పథకంలో

"రాజ్‌దూత్"

మోటారు సైకిల్ లేక స్కూటర్ కాని, మీ స్వంతం చేసుకోనండి, తక్కువవడ్డీ, దీర్ఘకాలిక ఋణము, నెలసరి వాయిదాల చెల్లింపు పద్ధతిలో ఒక లీటరుకు 40 నుండి 45 కి. మీ, నడుచు మికోని కార్బురేటర్ అమర్చినవి యిప్పించగలము. త్వరపడుడు.

వివరములకు: M/s. గోల్డు ఫీల్డ్సు ఫోన్: 634

నెం. 6 పాతపోస్టాఫీసురోడ్డు - నెల్లూరు-3.

## Without Marx, Without Jesus

# అమెరికాలో ఒక నూతన విప్లవం రాబోతుందా?

ఎంటెబ్బి విమానాశ్రయంపై ఇజ్రాయిల్ రక్షణ-దాడిపై రెండభిప్రాయాలు వినిపిస్తున్నవి. ఒకటి ఇండియా ప్రతినిధి భద్రతామండలిలో తెల్పినదైనం ఇంకొకటి 'న్యూయార్క్ టైమ్సు' వ్యాఖ్య.

ఇండియా ప్రతినిధి వాదం: "తమ దేశంలోకి మరొకరు చొచ్చుకవచ్చి ధ్వంసం చేసిపోవడం ఆఫ్రికా సీమకన్నీ అందిస్తున్నది ఇది ముఖ్యం"

'న్యూయార్కు టైమ్సు' వ్యాఖ్య: 'వంద మంది జనాన్ని రక్షించిన ఇజ్రాయిల్ దర్యాప్తు ఇతరులకు మార్గదర్శకం. ఆపదలో, ధైర్యంవుంటే, ఎంతపనిఅయినా సాధ్యం అని రుజువైనది. రాజకీయ కారణాలకోసం విమానాలనునిల్పి, ప్రయాణీకులను బాధించడం జరిగితే, గుండెలున్నవారు పూనుకుంటే అట్టిచర్యను వమ్ముచేయవచ్చునని తెలిసింది సభ్యప్రపంచం ఇజ్రాయీలుకు ఋణపడివున్నది."

ధర్మసూక్ష్మం ఇమిడివున్న ఇజ్రాయిలీ చర్యను ప్రశంసించడం; ఖండించడం అంత సులభంకాదు; చర్చలింకా జరుగుతున్నది ఈ వస్తులందేవరికి ఒక సమాధానమార్గం కదుకుతుందేమో?

. . .

ఆ తగాదా ఒట్టావుండగా, ఇంకా అనేక తకరార్లు తమ మధ్యన గలిగిన సోవియట్ యూనియన్-అమెరికాలు కలిసి ఒక పెద్ద లోకప్రశస్తమైన పని చేయగలుగుతున్నవి.

లోగడ సోయుజ్-అపోల్లో ప్రాజెక్టులు కలిసి కృషిచేసినవి. దానికి దగ్గరగావున్న

**చుండి జగన్నాథం**

అంతరిక్ష స్వభావ పరిశోధన, చంద్రమండలం, ఇతర గ్రహాలు, ప్రాకృతిక ఆవరణం, అంతరిక్షాన శీతోష్ణస్థితుల నిర్ణయం, అంతరిక్షాన జీవముల పోషణ, వైద్యం వగైరా అంశాలలో సోవియట్ యూనియన్ - అమెరికా రాష్ట్రాల సైంటిస్టులు కలిసి పనిచేస్తున్నారు. జీవముల పోషణకై నడుపబడిన సోవియట్ కాస్మోస్ 782 ఉపగ్రహంలో అమెరికన్ సైంటిస్టులు పాల్గొన్నారు. రాకెట్ల పరిశీలనవల్ల తెలిసిన అంతరిక్షపు శీతోష్ణ విషయాలను ఉభయ రాష్ట్రాల స్టేషన్లు పరస్పరం తెల్పుకుంటున్నవి

భూమిపై, వైమానికంగా, ఉపగ్రహాల ద్వారా జరిగే పరిసరాల పరిశోధన కలయికతో నడుస్తున్నది. భూగర్భశాస్త్రం, జియో మార్ఫాలజీ, చెట్లు-చేమ పరిస్థితి, నేలసారం, నీరు-మంచు, మంచుకొండల నడక, మైక్రోవేవ్ టెక్నిక్, సముద్ర సంపదలో శోధన-వీటన్నిటికి సంబంధించి కలిసికట్టుగానే కృషిజరుగుతున్నది అంతరిక్ష జీవితాలం, వైద్యం అనే అంశాలపై ఇంగ్లీషులో, రష్యన్ భాషలో పుస్తకాలువేశారు.

ఇంకా ఎన్నో ఇటువంటిపనులు జరగబోతున్నవి. ఎర్రటి దేశాన్నికూడా కలిసి అంతరిక్ష వ్యవహారంలో రష్యాతో సహకరిస్తున్నది.

. . .

ప్రపంచం ఆ విధంగా ముందుకు నడుస్తుంటే, మన మహాత్మునికి శిక్షణ నిచ్చిన దక్షిణాఫ్రికా సీమ వెనక్కు నడవమంటున్నది. ఆదివ ఆఫ్రికన్లుగానీ, భారతీయులుగానీ అందుకు సిద్ధంగాలేరు. ఆఫ్రికన్ల మీద, అందుకై జరిగిన అత్యాచారాలు ప్రపంచాన్ని కలవరపరచినవి భారతీయులపై కుక్కలను ఉసిగొల్పుతున్నారని తాజావార్త.

తరతరాలుగా భారతీయులున్న

—కొరవ 10 వ పేజీలో

# మాటకచేరి

గోపి

## ★ ప్రిన్సిపాల్ గారూ! మీరూ వెళ్లిపోతారా?
## ★ రికార్డుడాన్సుల పేర సిగ్గుమాలినచిందులు

వి. ఆర్. లా కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. బాలసుబ్రహ్మణ్యం గారు త్వరలో రాజీనామాచేసి నెల్లూరు వదలి వెళ్ళిపోవాలని గట్టిగా అనుకొంటున్నారట 'అట' ఏమిటి?-తాముమే! ఇది నిజంగా లాకాలేజీకొక అశనిపాతం; విద్యార్థిమాను అందరికీ ఒక విషాద వార్త.

మన లా కాలేజి యేర్పడి రెండేళ్ళు పూర్తయి, మూడవ సంవత్సరం మొదలైంది ఇంకా ఒక బ్యాచ్ అయినా ముచ్చటగా లా డిగ్రీలు తగిలించుకొని దేశంమీద పడలేదు. మూడేళ్ళ లా డిగ్రీ కోర్సులో యిప్పటికి రెండేళ్లేపూర్తయ్యాయి ఇంతలోనే బాలసుబ్రహ్మణ్యం గారు ఉద్యోగ పరిత్యాగం చేయదలచుకోవడం, ఆ కాలేజి భవిష్యత్తును దృష్టిలో వుంచుకుంటే, తీరని నష్టం.

నెల్లూరులో లా కాలేజి పెడుతున్నారు; ప్రిన్సిపాల్‌గా డా. సుబ్రహ్మణ్యంగారు రాబోతున్నారనగానే ఎన్నో ఆశలు చిగురించాయి మన లా కాలేజికి బలమైన పునాదులేర్పరచబోతున్నారనే నమ్మకం కల్గింది ఆ నమ్మకాన్ని వమ్ముచేయలేదు బాలసుబ్రహ్మణ్యంగారు. కాలేజిని క్రమశిక్షణతో నడపడమేకాదు; విద్యార్థుల్లో న్యాయశాస్త్రంపట్ల [illegible], ఆసక్తిని కల్గించడానికి అహరహమూ కృషిచేశారు. జీతంకోసం, హోదాకోసం ప్రిన్సిపాల్‌గా వచ్చినవారుకారు బాలసుబ్రహ్మణ్యంగారు. నిజానికి ఈజీతం ఈహోదా ఆయనకొక లెక్కలోనివి కావని; ఆయన నాలుగు యూనివర్సిటీలకు ఎం. ఎల్. పరీక్ష పత్రాలు సెట్ చేసియుస్తేనో, లేక క్రిమినల్ లా మీద నాలుగు ఉపన్యాసాలిస్తేనో



ఇంతకంటే ఎక్కువ గౌరవం, ఆదాయం పొందగలరని ఆయన్ను బాగా ఎరిగిన వారికి తెలుసు ఆయన మన లా కాలేజీకి రావడం ఆ సంస్థదే అదృష్టం.

వచ్చినందుకు ఈ రెండేళ్ళలో లా కాలేజి నెంతగానో అభివృద్ధి చేశారాయన. సాధారణంగా లాకాలేజీలంటే అటుందరరాజ్యాలు! అటెండెన్సు వేసుకొని జారుకొనే విద్యార్థుల సంఖ్యే ఎక్కువగా వుంటుంది లాకాలేజీల్లో! ఇది ఇంకా విస్తృ

—కొరవ 10 వ పేజీలో





5/6 H. P. ISI 7/8 H. P.

తయారుచేయువారు :
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజకోట్
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
BATLIBOI
బాట్లిబాయ్ అండ్ కంపెని, ప్రై. లి.
మద్రాసు - 600001.

ఫీల్డు మార్షల్

ఆయిలు యింజన్లు

భూమితనఖా బ్యాంకులో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (యస్. యఫ్. డి. ఏ.) సహాయంతో యింజను తీసుకొను రైతులకు — ట్రాన్స్‌పోర్టు, ఫిట్టింగు బాధ్యతలు మేమే తీసుకొంటున్నాము.

కాబట్టి మాతో సంప్రదించగలరని ఆశిస్తున్నాము.

——నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్స్——

జనతా ఇంజనీరింగు కంపెని
ఫోన్ - 877
(కెనరా బ్యాంకు ఎదురుగా)
15/201, బృందావనం - నెల్లూరు-524001.

